# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

శనివారం | 12 | ఏప్రిల్ | 2025 | పేజీలు: 7


## ఆపరేషన్ ఛబుత్రలి ప్రారంభం

అర్ధరాత్రి అనవసరంగా, అకార ణంగా సంచరించే వారిపై చర్య లు
పట్టణంలో అర్ధరాత్రి ఆకస్మికం గా తనిఖీలు
యువకులు,ప్రజలు అర్ధరాత్రి అనవసరంగా, అకారణంగా తిరగరాదు
150 మంది యువకులను స్టేషన్ తరలించి
కౌన్సిలింగ్ తిరిగి తల్లిదండ్రులకు అప్ప గించిన ఆదిలాబాద్ డిఎస్పి
నేర రహిత సమాజ నిర్మాణా నికి ఇలాంటి కార్యక్రమాలు
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్

2

# అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం



జైనథ్ పోలీస్ స్టేషన్‌లో మూడు టిప్పర్లు,
ఒక జెసిబి స్వా ధీనం
అర్ధరాత్రి స్పెషల్ ఆపరేషన్ నిర్వహించిన జైనథ్ పోలీసులు
12 మందిపై సెక్షన్ 3, పిడిపిపి ఆక్ట్ కింద కేసు నమోదు
వాహన డ్రైవర్లు, యజమానులు,
ఇసుక సరఫరా చేయు వ్యక్తులపై కేసు
ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవ న్ రెడ్డి

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 11, (ప్రజా జ్యోతి)** ఇక నుంచి అక్రమ ఇసుక రవాణా పై ఉక్కు పాదం మోప నున్నట్లు ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవ న్ రెడ్డి తెలిపారు. జిల్లాలో ఎక్కడ ఎలాంటి అక్రమ దందాలు, అసాంఘిక కా ర్యకలాపాలు నిర్వహించినా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహ జన్ (ఐపీఎస్) ఆదేశాల మేరకు అదిలాబాద్ డిఎస్పి జీవ న్ రెడ్డి ఆధ్వర్యంలో జైనథ్ సిఐ డి. సాయినాథ్, జైనత్ ఎస్సై వి.పురుషోత్తం పోలీస్ సిబ్బం ది శివాజీ, నర్సింగ్,మనోజ్ లు కలిసి శుక్రవారం జైనథ్ మండలం సాంగ్వి గ్రామంలో పెను గంగా ..మిగతా 2లో



## 14న అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలి

### కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి):** జిల్లాలో ఈ నెల 14వ తేదీన డా. బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను అధికారులు సమన్వయంతో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో డి.సి.పి. ఎ. భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ లతో కలిసి జిల్లా అధికారులతో జయంతి వేడుకల నిర్వహణపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఈ నెల 14వ తేదీన ఘనంగా నిర్వహించాలని తెలిపారు. రోడ్లు-భవనాల శాఖ ఆధ్వర్యంలో హెలిప్యాడ్, పరిసరాలు, వాటరింగ్ పనులు చేపట్టాలని, జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో 108 అంబులెన్స్, ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో ఉంచాలని, అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అగ్నిమాపక వాహనం ఏర్పాటు చేయాలని తెలిపారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాజస్వ మండల అధికారి, మంచిర్యాల, నస్పూర్ మండలాల తహశిల్దార్ల సమన్వయంతో ప్రోటోకాల్ చేపట్టాలని, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో శిలాఫలకాల ఏర్పాట్లు, ఆహ్వాన పత్రికల చర్యలు తీసుకోవాలని, జిల్లా సంక్షేమ శాఖల అధికారులు తమ శాఖల పరిధిలో చేపట్టిన అభివృద్ధి ..మిగతా 2లో

# ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

## ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 11, (ప్రజా జ్యోతి)** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పి స్తున్న పథకాలను కార్మికులు స ద్వినియోగం చేసుకోవాలని ఎ మ్మెల్యే పాయల్ శంకర్ సూచిం చారు. శుక్రవారం ఆదిలాబాద్ ఆర్ అండ్ బి అతిథి గృహం స మీపంలో కార్మికుల కోసం నిర్మి స్తున్న షెడ్ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. రూ:25 లక్షలతో నిర్మాణ పనులు చేప డుతున్నట్లు పేర్కొన్నారు.అన్ని సౌకర్యాలు కల్పిస్తూ షెడ్ ని ర్మాణం చేపడుతున్నామని, కా ర్మికులు ఈ సేవలను వినియో గించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, బీజేపీ నాయకులు లాలా ము న్నా, రఘుపతి, రాజేష్, రవి, వేదవ్యాస్ తదితరులు పాల్గొ న్నారు.

# అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం

మొదటి పేజీ తరువాయి...

నది నుండి ఇసుక అక్రమం గా తరలిస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు అర్ధ రాత్రి 01:00 గంటల సమయంలో సాంగ్వి నుండి ఆదిలాబాద్ కు అక్రమంగా ఇసుకను తరలిస్తు న్న మూడు టిప్పర్లు %వీఎ27 దీశ 6222, ఝ01 ఖజ 6741 , ఝ12 ఖదీ% 8510 మరియు ఒక %జీజదీ ఝ01 జు=% 5027 వాహనాలను సీజ్ చేసి ఆ వా హనాలు నడుపుతున్న డ్రైవర్లు గంగాధర్, షేక్ మోసిన్, వెంకటేష్,సతీష్ లతో పాటు వాటి వాహనాల యజమాను లు వంగల తిరుపతిరెడ్డి, రాకే ష్ రెడ్డి, కొండా లక్మణ్, జ్ఞానే శ్వర్ లపై, ఇసుక సరఫరా చేయు వ్యక్తులు పెందూరు గణేష్, పెందూర్ మాధవ్, నా గుల నరేష్ లపై ఇసుక దొంగ తనం, సెక్ 3 ఆఫ్ పిడిపిపి యాక్ట్ క్రింద కేసు నమోదు చేయడం జరిగిందని డిఎస్పీ తెలిపారు. అక్రమ దందాలు నిర్వహించే వారిపై ఉక్కు పాద ము మోపుతున్నట్లు డి.ఎస్.పి జీవన్ రెడ్డి తెలిపారు. ఇలాంటి కార్యకలాపాలు ఎవరు నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

# 14న అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి...

పనుల పురోగతిపై నివేదికలు సిద్ధం చేయాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు అనంతరం గ్రామపంచాయతీల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలతో నివేదిక రూపొందించాలని తెలిపారు. వేడుకలలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, అధికారులు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ శివాజీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో రాధా రాథోడ్

**లక్ష్మణ చాంద, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)** మండలంలోని రాచాపూర్ గ్రామంలో శుక్రవారం రోజున ఉపాధి హామీ కూలీల పనులను స్థానిక ఎంపీడీవో రాధా రాథోడ్ పరిశీలించారు. రాజీవ్ యువ వికాస్ యోజన పథకం గురించి అవగాహన కల్పిస్తూ ఈనెల 14వ తేదీ వరకు అవకాశం ఉందని అర్హత ఉన్న ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని సూచించారు. అనంతరం పుట్టపల్లి (కే ) నర్సరీని పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ ఛబుత్రలి ప్రారంభం





**అర్ధరాత్రి అనవసరంగా, అకార ణంగా సంచరించే వారిపై చర్య లు**

**పట్టణంలో అర్ధరాత్రి ఆకస్మికం గా తనిఖీలు**

**యువకులు,ప్రజలు అర్ధరాత్రి అనవసరంగా, అకారణంగా తిరగరాదు**

**150 మంది యువకులను స్టే షన్ తరలించి కౌన్సిలింగ్ తిరిగి తల్లిదండ్రులకు అప్ప గించిన ఆదిలాబాద్ డిఎస్పి**

**నేర రహిత సమాజ నిర్మాణా నికి ఇలాంటి కార్యక్రమాలు**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్**

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 11, (ప్రజా జ్యోతి)** అర్ధరాత్రి పట్టణాలలో అనవసరంగా, అకారణంగా తిరిగే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ ఐపీఎస్ హెచ్చరించా రు. జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ ఛబుత్ర ప్రారంభం చేయనున్న ట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. గత రాత్రి ఆదిలాబాద్ పట్టణంలో రాత్రి 12 గంటల సమయంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి నేతృత్వంలో ఆకస్మికం గా తనిఖీలు నిర్వహించగా యువత ప్రజలు పెద్ద ఎత్తున అకారణంగా అనవసరంగా సం చరిస్తున్న 150 మందిని ఆది లాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించి కౌన్సిలింగ్ నిర్వహించారు, తదుపరి యువతను వారి తల్లిదండ్రులకు అప్పగించినట్లు తెలిపారు. ఇ లా ఆదిలాబాద్ పట్టణంలో ఆ కస్మికంగా తనిఖీలు నిర్వహిం చడం జరుగుతుందని, పదే ప దే సంచరిస్తూ పట్టుబడిన వా రిపై చట్టపరమైన చర్యలు తీ సుకోబడతాయని తెలిపారు. అకారణంగా ఎవరైనా రోడ్లపై, గద్దెలపై, హెూటళ్ల ముందు భా గంలో, ప్రధాన కూడళ్ల వద్ద, వా రి వారి వీధులలో అనవసరం గా కూర్చోకుండా ఉండాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ముఖ్యంగా పట్టణంలో రాత్రి 10:30 తర్వాత అత్యవసర దుకాణాలు మినహా మిగిలిన వ్యాపార సమూహాలన్నీ మూ సి వేయబడతాయని, అందు చేత ప్రజలు యువత బయట తిరగడం కూర్చోవడం లాంటి వి చేయకూడదు అని తెలియ జేశారు.ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అర్ధరాత్రి పట్టణంలో ప్ర జలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంత వాతా వ రణం కలుగ జేయడానికి యు వత ఎలాంటి గొడవలకు దారి తీయకుండా ఉండేందుకు, ప్ర మాదాల నివారణకు ఈ కార్య క్రమం ఎంతగానో దోహదపడు తుందని తెలియజేశారు. ము ఖ్యంగా ఆదిలాబాద్ జిల్లాను నేర రహిత జిల్లాగా ఆదిలాబా ద్ పట్టణంలో ఎలాంటి నేరా లు, ఘోరాలు జరగకుండా నేర స్తులను గుర్తించడంలో, పట్టు కోవడంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని ఉద్దేశంతో ఆపరేషన్ ఛబుత్ర నిర్వహించడం జరుగుతుంద న్నారు. అదేవిధంగా అర్ధరాత్రి ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరు గుతుందని తెలిపారు. గత రా త్రి జరిగిన ఆపరేషన్ లో ఆది లాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రె డ్డి తో పాటు పట్టణ సీఐలు బి సునీల్ కుమార్, కరుణాకర్, రూరల్ సీఐ ఫనిధర్, రిజర్వ్ ఇ న్స్పెక్టర్లు డి వెంకటి, టి మురళి, బి శ్రీపాల్, ఎన్ చంద్రశేఖర్, ఎస్ఐలు ముజాహిద్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ చలో వరంగల్

## జోరందుకున్న వాడవాడల్లో వాల్ పెయింటింగ్



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 11, (ప్రజా జ్యోతి)** ఏప్రిల్ 27 న వరంగల్లో నిర్వ హించే బి ఆర్ ఎస్ పార్టీ రజ తోత్సవ సభ కార్యక్రమాన్ని వి జయవంతం చేసే దిశగా బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు వారి ప్రచారాన్ని ముమ్మరంగా కొన సాగిస్తున్నారు. జిల్లాలో వాడ వాడలా వాల్ రైటింగ్ జోరు అందుకుంది. శుక్రవారం ఆది లాబాద్ జిల్లా కేంద్రంలో బి ఆర్ఎస్ పార్టీ శ్రేణులు వాల్ పెయింటింగ్ కార్యక్రమాన్ని చేప ట్టారు. సుభాష్ నగర్, అను కుంటా, కొలిపుర, పిట్టలవాడ చలో వరంగల్ అంటూ వాల్ పెయింటింగ్ చేపట్టారు. జై కేసీ ఆర్ అంటూ నినాదాలతో హెూ రెత్తించారు.ఈ సందర్భంగా నాయకులు కొండ గణేష్, ద మ్మపాల్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనగా ఉ ద్యమాన్ని చేపట్టిన నాయకుడే తెలంగాణ ముఖ్యమంత్రిగా, తె లంగాణ ముందు తరాలకు భ విష్యత్ ప్రణాళికగా ఎన్నో సం క్షేమ పథకాలతో పాటు అనేక కార్యచరణలు చేయడం జరి గిందన్నారు. సంవత్సర కాలం లోనే కాంగ్రెస్ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూ రాష్ట్రాన్ని సంక్షోభం లోకి నెట్టుతున్నారన్నారు. మ రోసారి బి ఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన ముందుండి పోరాడు తుందనీ, ఏప్రిల్ 27న యావత్ తెలంగాణ ప్రజలు చలో వరం గల్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవం తం చేయాలని కోరారు. ప్రతి గ్రామాల నుండి సొంత ఇంటి పార్టీకి సభ విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ సిద్ధం గా ఉండాలని కోరారు.ఈ కా ర్యక్రమంలో దేవదాస్, మౌర్య సురేందర్, అన్నెల వసంత్, అ నుకుంట అశోక్, ఉగ్గే విట్టల్, వినోద్,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు జై భీమ్ జై సంవిధాన్
# రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పాదయాత్ర

**కేంద్రం కుట్రలను తిప్పికొడదాం ఆడే గజేందర్**

**కేంద్రం రాజ్యాంగ సవరణ ప్రయత్నాల వల్ల రిజర్వేషన్లకు ముప్పు.సోయం బాపూరావు**

**సొంత మండలంను అభివృద్ధి చేయని ఎంపీ నగేష్ అదిలాబాద్ పార్లమెంటును ఏం అభివృద్ధిచేస్తాడని విమర్శించిన సోయం బాపూరావు**



**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి 11 ఏప్రిల్** జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనే నినాదంతో రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ ఆధ్వర్యంలో బజార్హత్నూర్ మండలంలోని దేగామ గ్రామం నుండి బజార్హత్నూర్ వరకు కాంగ్రెస్ నాయకులతో కలిసి పాదయాత్ర చేశారు. మాజీ పార్లమెంట్ సభ్యులు సోయంబాపూరావుగారు మాట్లాడుతూబిజెపి కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ పేరిట చేస్తున్న ప్రయత్నాలు రిజర్వేషన్లకు ముప్పు తీసుకురావడమే లక్ష్యంగా కనిపిస్తున్నాయని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతో శ్రమకూర్చి రచించిన రాజ్యాంగం వల్లనే ఇప్పటికీ బడుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చి ఎంతోమంది పేదల కడుపులు నింపుతున్నదని అన్నారు. రాష్ట్రంలో నిధుల కొరత ఉన్నప్పటికీ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డి గారికే దక్కుతుందన్నారు.స్వతంత్రం వచ్చినప్పటి నుండి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా పేరుగాంచిన భారతదేశంలో రాజ్యాంగాన్ని మార్చేందుకు కేంద్రం కుట్రలు పన్నుతోందని విమర్శించారు. కేంద్రం కుట్రలను ప్రజలకు వివరించి చెప్పేందుకు వారిని చైతన్యవంతులుగా చేసేందుకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ గ్రామ గ్రామాన పాదయాత్ర చేపట్టాలని నిర్దేశించారని చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీపార్లమెంట్ సభ్యులు సోయం బాపూరావు మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాబురావు అదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణ బోథ్ ఇచ్చోడ వ్యవసాయ శాఖ అధ్యక్షులు బొడ్డు గంగారెడ్డి, సత్యవతి కోటేష్,మండల అధ్యక్షులు జల్కే పాండురంగ్ మాజీ జెడ్పిటి సభ్యులు మల్లెపూల నరసయ్య మునీశ్వర్ నారాయణ వివిధ మండల %ాజ ా%మైనార్టీ సెల్ యువజన,మహిళ విభాగం, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు అందరూ పాల్గొన్నారు.



# త్యాగమూర్తి మహాత్మా జ్యోతి రావ్ పూలే

మందమర్రి, ఏప్రిల్ 11 ( ప్రజాజ్యోతి): మందమర్రి మహాత్మా జ్యోతి రావ్ పూలే 198వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం కేకే రెండు ఉపరితల గని పై బి.సి అసోసియేషన్ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం నిర్వహించారు. మొదట జండా ఆవిష్కరించి మహాత్మా జ్యోతి రావ్ పూలే చిత్రపటానికి పూలమాలలు నివాళులు అర్పించారు. అనంతరం గని అధికారులు మాట్లాడుతూ పూలే యొక్క సేవలు, సమాజ అభివృద్ధికి చేసిన కృషి గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి.సి అసోసియేషన్ మందమర్రి ఏరియా జనరల్ సెక్రటరీ శ్రీధర్ గౌడ్, కొట్టె రమేష్, అధికారులు ఏరియా %ూా ూ +వీ% విజయ ప్రసాద్, మేనేజర్ రామరాజు, %జమీూా% ప్రెసిడెంట్ రమేష్, యూనియన్ ప్రతినిధులు రాజేష్ కుమార్ యాదవ్, ఆంజనేయులు, నూనే సాంబయ్య, జి. యుగంధర్ దొణికెన రమేష్, కన్నవేని శ్రీనివాస్, పులి శ్రీనివాస్ తదతరులు పాల్గొన్నారు.



# పూలే దంపతుల జీవితం అందరికీ ఆదర్శప్రాయం

**ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 11, (ప్రజా జ్యోతి)** అట్టడుగు వర్గాల్లోని ప్రజల జీవితాలలో వెలుగులు నింపి న మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రి బాయి పూలే దంపతులని ఖా నాపూర్ నియోజకవర్గ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మ హాత్మా జ్యోతిరావు పూలే 198 వ జయంతి ఉత్సవాలను ఘ నంగా నిర్వహించారు.ఈ సం దర్భంగా ఎమ్మెల్యే పూలే దంప తుల చిత్రపటాలకు పూలమా లలు వేసి ఘన నివాళులర్పిం చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అణగారిన వ ర్గాల అభ్యున్నతికి పూలే దంప తుల చేసిన త్యాగం మరువ లేనిదన్నారు. దేశంలో మొట్ట మొదటిగా పాఠశాలలను నెల కొల్పి మహిళలకు విద్యను అం దించారని తెలిపారు. సమాజ హితం కోసం వారు చేసిన కృషి చిరస్మరణీయమన్నారు.నేటి యువత పూలే దంపతులను ఆదర్శంగా తీసుకుని, వారి అ డుగు జాడల్లో నడవాలని పి లుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నిత్యావసర సరుకులు పంపిణీ

**మందమర్రి , ఏప్రిల్ 11 ( ప్రజాజ్యోతి ) :** మందమర్రి జన్మదినం పురస్కరించుకుని నిత్యావసర సరుకులు పంపిణీ. పట్టణానికి చెందిన అరకొండ రాజేష్ జన్మదినం పురస్కరించుకుని ప్రజాసేవ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుకరవారం నిరుపేద కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ సభ్యులు మాట్లాడుతూ సేవే మార్గం సేవే లక్ష్యంగా ప్రజాసేవ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. పట్టణ ప్రజలు సహకారం అందించడం ద్వారా సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సుద్దాల ప్రభుదేవ్ , నందిపాట రాజు, అరకొండ రాజేష్, చింటూ, అజయ్, సాయి తదితరులు పాల్గొన్నారు.



# టూ టౌన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన సీపీ

**బెల్లంపల్లి, ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి)** బెల్లంపల్లి టూ టౌన్ పోలీస్ స్టేషన్ ను శుక్రవారం రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలోని పరిసరాలను ఆయన పరిశీలించారు. పోలీస్ సిబ్బందిని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదు దారుల నుంచి వచ్చే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరిం చడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆయన వెంట మంచిర్యాల డీసీపీ భాస్కర్ , బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలుద్దీన్, తాండూర్ సీ ఐ కుమారస్వామి, బెల్లంపల్లి 2 టౌన్ ఎస్ ఐ మహేందర్ ఉన్నారు.

# పేదోడి పెండ్లికి వెడ్మ ఫౌండేషన్ రూ.10వేల ఆర్థిక సహాయం



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 11, (ప్రజా జ్యోతి)** మండలంలోని నర్సాపూర్ (బి) గ్రామ పంచాయతీ పరిధిలోని గోటి గ్రామానికి చెందిన సిద్ధార్థ వివాహం శుక్రవారం పూజా తో నిశ్చయించారు. దీంతో వెడ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఖా నాపూర్ నియోజకవర్గ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ తనవంతుగా పెండ్లికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో వెడ్మ ఫౌండేషన్ సభ్యులు అక్ష య్, మెస్రం నగేష్, కనక సుధా కర్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ కళ్యాణ మహెూత్సవానికి భక్తులు తరలిరావాలి

**రాజేష్ కచువా, శ్రీ ప్రతాప మారుతీ ఆలయ నిర్వాహకులు**



**ప్రజాజ్యోతి ఏప్రిల్ 11(చెన్నూర్)** చెన్నూరు పట్టణంలోని ప్రతాప మారుతి ఆలయంలో శనివారం రోజున నిర్వహించనున్న శ్రీ హనుమాన్, సువర్చల దేవిల కళ్యాణ మహెూత్సవానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి, స్వామి వారిని ప్రసన్నం చేసుకోవాలని శ్రీ ప్రతాప మారుతీ ఆలయ నిర్వాహకులు రాజేష్ కచువా పిలుపునిచ్చారు. ఆయన తాత బాబూలాల్ చెన్నూర్ లో చేసిన సేవా కార్యక్రమాలను కొనసాగింపుగా, ఆలయ అభివృద్ధి, హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ, కొన్నేండ్లుగా ఉచిత అన్నదానం, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, భక్తి సంస్కృతి చిగురించాలని, ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక అనుభూతి అందాలని, ఈ కళ్యాణం మన సంస్కృతికి పునాదిలాంటిదని, ఇది దేవతల పెళ్లి మాత్రమే కాదని మన గ్రామం ఆధ్యాత్మికంగా ఒక్కటయ్యే సందర్భంగా భావిస్తూ అంగరంగ వైభవంగా ప్రతీ ఏటా స్వామి వారి కళ్యాణం నిర్వహించడం జరుగుతుందని, కావున భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి, తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని రాజేష్ కచువా కోరారు.

# మాదారం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన పోలీస్ కమిషనర్

**బెల్లంపల్లి, ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి)** తాండూర్ సర్కిల్ పరిధిలోని మాదారం పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సందర్శించారు, ముందుగా స్టేషన్ పరిసరాలు పరిశీలించి, సిబ్బంది తో మాట్లాడడం జరిగింది.అనంతరం సర్కిల్ పరిధిలోని గ్రామాలు శాంతి భద్రతలకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు వస్తాయనే వివరాలను పోలీస్ కమిషనర్ తాండూర్ సర్కిల్ సిఐ కుమారస్వామిని అడిగి తెలుసుకున్నారు. సర్కిల్ పరిధిలోని తాండూర్, మాదారం, భీమిని ,కన్నెపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ పత్తి విత్తనాలు ,అక్రమ ఇసుక రవాణా ,అసాంఘిక కార్యక్రమాల పట్ల ఎవరిని ఉపేక్షించకుండ ఎంతటి వారినైనా వదిలిపెట్టకుండా శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. మావోయిస్టు ప్రభావిత గ్రామాల పైన పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అసాంఘిక శక్తులకు తావివ్వొద్దని అక్కడి గిరిజనుల పట్ల మమేకమై ఫ్రెండ్లీ పోలీసుల కలిసి ఉండే విధంగా సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు అదేవిధంగా వర్షాకాలం సీజన్ లో లోతట్టు ప్రాంతాల పరిధిలో ఉన్న ప్రజలకు ఎలాంటి రవాణా సౌకర్యం ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు .అదేవిధంగా వాగులు చెరువులు ప్రాజెక్టులకు ఆనుకోని ఉన్న ప్రాంతాల వద్ద ప్రజలకు అత్యవసర సమయంలో భారీ వర్షాలకు వారికి ఇబ్బంది కలగకుండా పునరావాసం ఏవిధంగా కల్పించాలని ముందస్తు



ప్రణాళికను రూపొందించుకోవాలని తాండూరు సీఐ కి సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి చుట్టుపక్కల పరిసర ప్రాంత వాతావరణాన్ని చూసి సంతోషం వ్యక్తం చేశారు. వారితో మాదారం ఎస్సై సౌజన్య సిబ్బంది పాల్గొన్నారు.



## పూజలు నిర్వహించిన పూర్ణచందర్ రావు

**( ప్రజా జ్యోతి ) ఏప్రిల్ 11** జన్నారం మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన భక్తాంజనేయ స్వామి వారి దేవాలయంలో ప్రముఖ సామాజిక సేవకులు పూర్ణచంద్రరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ దేవాలయ నిర్మాణానికి ఆయన రూ.రెండు లక్షల వరకు విరాళం అందజేశారు. దేవాలయం పూర్తి కావడంతో ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఆహ్వానించారు. దీంతో శుక్రవారం సాయంత్రం పూర్ణచంద్రరావు కిష్టాపూర్ భక్తాంజనేయ స్వామి వారి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దేవాలయ కమిటీ సభ్యులు ఆయనను సన్మానించారు.



## ఘనంగా మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి

**ప్రజాజ్యోతి ఏప్రిల్ 11(చెన్నూర్)** మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతిని చెన్నూరు కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం మహాత్మ జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి, వారికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా వారి జీవితాలను త్యాగం చేసిన ఘనత పూలే దంపతులదని, అంతటి మహనీయుల సేవలను స్మరిస్తూ చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశానుసారం మహాత్మా జ్యోతి రావ్ పూలే జన్మదిన వేడుకలను చెన్నూరు లో నిర్వహించడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చెన్నూరు టౌన్ అధ్యక్షుడు చేన్న సూర్యనారాయణ, మాజీ మండల అధ్యక్షుడు అంక గౌడ్, పాతర్ల నాగరాజ్, చెన్నూరి శ్రీధర్, లింగంపల్లి మహేష్, చెన్నూరు రాజేష్, చింతల శ్రీను, ఇస్మాయిల్, తిరుపతి, కరీం, తుంగ పిండి అనిల్, తగరం కృష్ణ, జక్కుల సత్తన్న, మదన్న, చింతల లక్ష్మణ్, అశోక్ గౌడ్, లచ్చన్న, కాటంరాయుడు, మల్లక్క, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయాంలో బిఆర్ఎస్ నాయకులకు అవమానాలు

**బోథ్, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)** బోథ్ మండలంలోని దన్నూరు బి గ్రామంలో శుక్రవారం జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. దీనిలో భాగంగా వేదికపైకి పలువురు నాయకులను ఆహ్వానించినప్పటికీ అక్కడే ఉన్నటువంటి మహిళా నాయకురాలు తాజా మాజీ జెడ్పిటిసి సంధ్య ప్రసాద్ ను వేదిక పైకి పిలవకపోవడం అవమానించడమే అవుతుందని బారాస నాయకులు పేర్కొన్నారు. ముమ్మాటికి కాంగ్రెస్ వారి దూరహంకారానికి నిదర్శనం అని ఇటువంటి చర్యలను ఖండిస్తున్నాం అని ఇకముందైన ఇలాంటివి జరగకుండా చూడాలని హెచ్చరించారు.



## మహాత్మ జ్యోతిబాపూలే సేవలు మర్చిపోలేనివి

**వాంకిడి, ఏప్రిల్ 11( ప్రజా జ్యోతి )** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి చిరస్మరణీయమని, ఆయన కృషి ఫలితంగానే మహిళలు నేడు విద్యారంగంలో రన్నిస్తున్నారని వాంకిడి సింగల్ విండో చైర్మన్ జాబోరే పెయింట్ కొనియాడారు. పూలే జయంతి సందర్భంగా స్థానిక సింగల్ విండో కార్యాలయం ఆవర ణలో శుక్రవారం పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఆయన నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీ న వర్గాల అభ్యున్నతి కోసం జ్యోతిరావు పూలే చేసిన సేవ లు, చిరాస్మరణీయమన్నారు. నేటి యువత పూలే బాటలో పయాణించి మంచి పేరు తేవాలని సూచించారు. అనేక పాఠశాలలను నెలకొల్పిన పూలే ఉన్నత విద్య కోసం ఎనలేని కృషి చేశారన్నారు. సమాజంలో చదువు ద్వారానే విజ్ఞానం వస్తుందని, ఫలితంగా బడుగు బలహీన వర్గాల ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని భావించారని చెప్పారు. అందుకోసం ఆయన మహిళలకు అక్షర జ్ఞానం కల్పించాలని సంకల్పించారని, మహిళలను అక్షరాస్యతలుగా చేయడంలో పూలే చేసిన సేవలు తిరస్మరణీయ మన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్లు, ఏ మాజీ ,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ అడ్వకేట్ ఆగడాలు అరికట్టాలి

### పేదల స్థలాలు ఆక్రమించి యదేశ్చగా అక్రమ నిర్మాణం ఆదుకోవాలంటూ దళిత మహిళల ఆవేదన



**ప్రజాజ్యోతి ఏప్రిల్ 11(చెన్నూరు)** అడ్వకేట్ ముసుగులో తమ పట్ల బెదిరింపులకు పాల్పడుతూ తమ స్థలంలో ఇంటి నిర్మాణం చేపడుతున్న చెన్నూరుకు చెందిన ఓ జూనియర్ అడ్వకేట్ పై చర్యలు తీసుకోవాలంటూ చెన్నూరు పట్టణానికి చెందిన పలువురు దళిత మహిళలు చెన్నూరు ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. గత 25ఏళ్ల క్రితం ఆరుగురికి చెన్నూరు శివారులోని సర్వే నెం 631లో ఒక్కొక్కరికి మూడు గుంటల స్థలం ప్రభుత్వం కేటాయించగా, నేడు తమను బెదిరిస్తూ చెన్నూరు అడ్వకేట్ కన్నేసి ఆక్రమణకు యత్నం చేస్తున్నారని, అతనిపై శుక్రవారం రోజున చెన్నూరు బార్ అసోసియేషన్ తో పాటు చెన్నూరు ఎమ్మార్వో కార్యాలయంలోనూ, చెన్నూరు పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసినట్లు వారు పేర్కొన్నారు. దళితులమైన తమ పట్ల బెదిరింపులతో పాటు తమ భూమిని ఆక్రమించే ప్రయత్నం చేస్తున్న జూనియర్ అడ్వకేట్ పై తగు చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని వారు అధికారులను కోరుతున్నారు.

# మహాత్మా జ్యోతి రావు పూలే 198వ జయంతి వేడుకలు

**వాంకిడి, ఏప్రిల్ 11( ప్రజా జ్యోతి )** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రం లో అఖిల భారత మాలి మహా సంఘ రాష్ట్ర ఉప అధ్యక్షులు నారాయణ ఆధ్వర్యంలో బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, సంఘ సంస్కర్త, స్ఫూర్తిప్రదాత మహాత్మా జ్యోతి రావు పూలే 198 జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా అఖిల భరత మాలి మహా సంఘ రాష్ట్ర ఉప అధ్యక్షులు నారాయణ మాట్లాడుతూ అంటరానితనం.. కుల వివక్ష నిర్మూలన కోసం జీవితాంతం కృషి చేసిన మహానుభావుడు సమాజంలో సగమైన మహిళలకు సమాన హక్కులు కల్పించాలని గళమెత్తిన యుగ పురుషుడు సామాజిక అంతరాలపై తన కలంతో 'గులాంగిరి' ద్వారా యుద్ధశంఖం పూరించిన యోధుడు మహాత్మా జ్యోతిబా పూలే గారి జయంతి సందర్భంగా వారికి వినమ్ర నివాళులు ఈ కార్యక్రమం వాంకిడి ఏ ఎస్సై పోశెట్టి బి.ఎస్.ఐ జిల్లా అధ్యక్షుడు మహోల్కర్ అశోక్, బట్పల్లి జయరాం, వాడై జ్యోతిబా, సింగిల్ విండో డైరెక్టర్ జాబ్ రే పెంటూ, కొబ్రాగాడే విలాస్, దుర్గం ప్రశాంత్, బెండరే కృష్ణ, రాజేంద్రప్రసాద్, హంసరాజ్, నాగ సేన్, జాడే పండు, మండల మాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బోరుకు మరమ్మత్తులు చేయించండి

**బోరు మంటున్న బోరు**
**నీటి ఎద్దడితో అష్ట కష్టాలు పడుతున్న కాలనీవాసులు**
**బోర్ ఉంది నీరు ఉంది**
**బాగు చేయించే నాథుడే లేకపాయె**
**గ్రామపంచాయతీ అధికారుల నిర్లక్ష్యం నీటి ఎద్దడిని మించి**
**సారు సమాధానమే లేకపాయే**
**మా బాధలు పట్టవేమో**
**మరమ్మత్తుల మాకేం అన్న చందంగా తయారైంది**
**అయ్యా అధికారులారా ఆవేదనను అర్థం చేసుకోండి**
**సారు సాయి నగర్ వాసులం**

బోథ్, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి) బోథ్ మండల కేంద్రంలోని సాయి నగర్ కాలనీలో గల మజీద్ వద్ద ఉన్న బోరు గత 20 రోజుల క్రితం బోరు చెడిపోయినట్లు సాయి నగర్ కాలనీవాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు శుక్రవారం తెలుపుతూ బోరులో నీరు పుష్కలంగా ఉన్న మరమ్మత్తులకు నోచుకోలేక దానిని పట్టించుకునే నాథుడే లేరని వాపోతున్నారు. ముఖ్యంగా బోథ్ ఈఓ కు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకున్న పాప నా పోలేదని తమ గోడు గోస ను వెల్లబోసుకుంటున్నారు. ఫోన్ చేసిన ఎత్తడం లేదని వాపోతున్నారు. కాలనీ ప్రజలు నీరు లేక తీవ్ర ఇక్కట్లను ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఇకనైనా గ్రామపంచాయతీ అధికారులు స్పందించి బోరు బాగు చేయించాలని వేడుకుంటున్నారు.అలాగే తీవ్ర నీటి కష్టాలతో తమ బాధలను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదని నీటి కష్టాలను దృష్టిలో ఉంచుకొని తమపై దయ చూపించి బోరుకు మరమ్మతులు చేయించాలని అధికారులను కోరుతున్నారు.



# షార్ట్ సర్క్యూట్‌తో జొన్న పంట దగ్ధం





సిరికొండ ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండల కేంద్రంలో శుక్రవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఓ రైతు కు చెందిన జొన్న పంట పూర్తిగా దగ్ధం అయింది. గ్రా మస్తులు తెలిపిన వివరాల ప్రకారం సిరికొండ కు చెందిన సాయిని స్వామి తనకున్న మూడెకరాల భూమిలో జొన్న పంటను సాగు చేస్తున్నారు. అదే చేనులో ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ వద్ద ఒక్క సారి గా మంటలు చెలరేగి జొన్న పంట కు అంటుకున్నాయి. చే తికి అందిన పంట కరెంటు ట్రా న్స్ఫర్ ప్రాబ్లం వల్ల చేను లో మంటలు చేల రేగి తాను పం డించిన పంటలు జొన్న, మొక్కజొన్న ఆరు ఎకరాలలో వి ద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూ ర్తిగా ఖాళీ బూడిదైందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. కష్ట పడి పండించిన పంట అంతా ఖాళీ బూడిద అయిందని ఆ రైతు కన్నీరు మున్నీరు అ య్యాడు. దాదాపు ఐదు లక్షల పంట నష్టం వాటిల్లి నట్లు అధి కారులు అంచనా వేస్తున్నారు. చేతికి వచ్చిన పంటను సర్వం కోల్పోయిన రైతులు ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు ప్రభు త్వానికి విజ్ఞప్తి చేశారు.



## అయ్యప్ప ఆలయాలను సందర్శించిన మాజీ మంత్రి

ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 11, (ప్రజా జ్యోతి) అయ్యప్ప స్వామి జన్మోత్సవ కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి జోగు రామన్న పలు అ య్యప్ప ఆలయాలను సంద ర్శించారు. అదిలాబాద్ రూరల్ మండలం చందా బెల్లూరి గ్రా మంలోని అయ్యప్ప ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అలాగే హెూమయజ్ఞం నిర్వహించారు. అనంతరం ర వీంద్ర నగర్ లోని నూతన అ య్యప్ప ఆలయంలో అయ్య ప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ నిర్వాహ కులు జోగు రామన్న ని శాలు వాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికం వైపు అడుగులు వేస్తూ సనాతన హిందూ ధర్మ స్థాపనకు పాటుపడాలన్నారు. ఆధ్యాత్మికం ద్వారా శాంతి స్థా పన చేకూరుతుందని కొని యాడారు.ఆలయ నిర్వాహకు లతో పాటు,పండ్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని కాపాడవలసిన బాధ్యత అందరిపైన ఉంది

**నిర్మల్ డిసిసి శ్రీహరి రావు**

లక్ష్మణ చాంద,(సోన్) ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి) భారత రాజ్యాంగాన్ని కాపాడు కోవలసిన బాధ్యత మన అందరి పైన ఉందని నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు. శుక్రవారం రోజున సోన్ మండల కేంద్రంలో జై బాపు జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పది సంవత్సరాల పాటు కేంద్రంలో బిజెపి అధికారంలో ఉండి ఎలాంటి అభివృద్ధి చేయలేదని అన్నారు. మత రాజ కీయాలను రెచ్చగొట్టి అధికారంలోకి వచ్చిందన్నారు. భారత రాజ్యాంగాన్ని అవమానిస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ అప్రజా స్వామ్య పాలన సాగిస్తుందని ఆరోపించారు. రాజ్యాంగ పరిరక్షణ మన అందరి బాధ్యత అని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు అల్లూరి కృష్ణవేణి, నిర్మల్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్, లక్ష్మణ చాంద కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఓ డ్నాల రాజేశ్వర్, సోన్ మండల కాంగ్రెస్అధ్యక్షులు మధుకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ ప్రసాద్, శ్రీనివాస్ గౌడ్, మొహీనుద్దిన్, ప్రకాష్, వినోద్ కుమార్, రాజ నర్సింహారెడ్డి, శేఖర్, అస్గర్, కల్లెడ భూమన్న సోన్ మండల కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్

**అన్నదాతలు అనిల్ కు అభ్యర్థన**
**ఎమ్మెల్యే కృషితో కొనుగోలు కేంద్రం ఏర్పాటు**
**అనిల్‌కు హాలికుల అభినందనలు**
**అందుబాటులోకి కేంద్రం ఆనందంలో అన్నదాతలు**
**చుట్టుపక్కల గ్రామాల రైతులకు ఇక్కట్లు దూరం**
**ఎమ్మెల్యే స్పందన తో నే సాకారం**
**హామీ అమలు హాలికుల హర్షం**
**దన్నూరు బి గ్రామ రైతులు**



బోథ్, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి) బోథ్ మండలంలోని దన్నూరు బి గ్రామంలో శుక్రవారం జొన్నల కొనుగోలు కేంద్రాన్ని శాసనసభ్యులు అనిల్ జాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతన్నల వివరాల ప్రకారం ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ని గత నెల 30 న కలిసి తమ కొనుగోలు ఇక్కట్ల కష్టాలను ఆయన దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. గ్రామంలో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరగా తక్షణమే స్పందించి ఎమ్మెల్యే కలెక్టర్ కి లేఖ రాసి చారవాణిలో సంప్రదించి జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటయ్యే విధంగా ఆయన కృషి మరువలేదని పేర్కొన్నారు.తమ కష్టాలను అర్థం చేసుకొని కొనుగోలు కేంద్రాన్ని అన్నదాతలకు అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దిఅని కొనియాడారు. దీంతో పలువురు అన్నదాతలు ఆయనకు అభినందనలు తెలుపుతూ హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులుమండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

## అరాచక పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గుణపాఠం తప్పదు

**బాసర ట్రిబుల్ ఐటీ ప్రధాన ద్వారం ముందు బైఠాయించిన ఎమ్మెల్యే రామరావ్ పటేల్**

**అసిస్టెంట్ ప్రొఫెసర్ల ధర్నాకు సంఘీభావం**



ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 11, (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ఆ గ్రహం వ్యక్తం చేశారు. శుక్ర వా రం బాసర ట్రిబుల్ ఐటీ ముం దు తమను రెగ్యులరైజ్ చేయా లని ధర్నా చేస్తున్న కాంటాక్ట్ అ సిస్టెంట్ ప్రొఫెసర్లకు సంఘీ భా వం ప్రకటించిన ఆయన కొద్దిసే పు వారితో ధర్నాలో పాల్గొన్నా రు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జీవో 21 వల్ల సంవత్సరాల తరబడి పని చే స్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ల ఉ ద్యోగ భద్రతకు ముప్పు వాటి ల్లుతుందన్నారు. తక్షణమే జీ వొను ఉపసంహరించు కోవాల ని, లేనిపక్షంలో బిజెపి ఆధ్వ ర్యంలో ఆందోళన, పోరాటాల ను తీవ్రతరం చేస్తామన్నారు. రాష్ట్రంలో 13 యూనివర్సిటీ లలో 900 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఉన్నారని, అందులో 200 మంది మహిళా ప్రొఫెస ర్లు ఉన్నార న్నారు. వారికి న్యాయం చేయాలని,ముఖ్యమంత్రి వద్దకు వెళితే, వారందరినీ అరె స్ట్ చేసి13 పోలీస్ స్టేషన్ లో ది నమంతా నిర్బంధించడం ఏమీ టని మండిపడ్డారు. ఎన్నికల్లో రెగ్యులరైజ్ చేస్తానని, ప్రొఫెస ర్లకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి మాట తప్పడం సరికాదన్నారు. ఇచ్చి న వాగ్దానం మేరకు వారిని త క్షణమే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.

# ఆర్‌బిఎస్‌కే ద్వారా ఆరోగ్యం మరింత మెరుగు

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 11, (ప్రజా జ్యోతి)** ఆర్ బి ఎస్ కే ద్వారా ఆరోగ్యా న్ని మరింత మెరుగు పరుచుకోవాలని ఆదిలాబాద్ జిల్లా క లెక్టర్ రాజర్షి షా సూచించారు. రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య కార్య క్రమం (ఆర్ బి ఎస్ కె ) ద్వారా రెసిడెన్షియల్ పాఠశాలల వి ద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించిన వారి ఆరోగ్య పరి స్థితుల పురోగతి పై జిల్లా కలెక్ట ర్ రాజ ర్షి షా వైద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపా ధ్యాయులతో శుక్రవారం కలెక్ట రేట్ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయా రెసిడెన్షియల్, హాస్టల్ విద్యార్థు ల స్క్రీనింగ్ పరీక్షల పై సంబం ధిత స్కూల్, హాస్టల్ లో ఎంత మందికి స్క్రీనింగ్ పరీక్షల్లో ఎ లాంటి అనారోగ్య సమస్యలు వాటి వివరాలను ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు. అలా గే రక్త హీనతతో బాధపడకుం డా సరైన పౌష్టికాహారం , పల్లి పట్టి, రాగిజావా, తదితర అం దించాలని, ఐరన్ ఫోలిక్ యా సిడ్ మాత్రలు తప్పనిసరిగా తీసుకునే లా చర్యలు చేపట్టా ల ని సూచించారు. ఈ విషయం పై విద్యార్థులకు, తల్లి దండ్రు లకు కౌన్సెలింగ్ ఇవ్వాలని, అ లాగే యాప్ ద్వారా అప్ లోడ్ చేయాలనీ అన్నారు. ఆర్ బి ఎస్ కె కార్యక్రమం ద్వారా రెసి డెన్షియల్ పాఠశాలల విద్యార్థు లకు పరీక్షల ద్వారా పిల్లల ఆరోగ్య సమస్యలను ముందే గుర్తించి చికిత్స ద్వారా వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచడం జరగాలని, వేసవి సెలవుల్లో కూడా ఐరన్ ఫోలిక్ మాత్రలు, సిరఫ్ అందించాలని అన్నారు. ఈ సమావేశంలో వైద్యాధికారి నరేందర్ రాథోడ్, వైద్యాధికారు లు, ప్రధానోపాధ్యాయులు ఉ పాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన సంఘాల అంతర్గత ఆడిట్ సిఆర్పిల శిక్షణ

## మే 1 నుంచి క్షేత్రస్థాయిలో స్వయం సంఘాల ఆడిట్ ప్రారంభించండి

## డిపిఎం ఫైనాన్స్ బాదావత్ నరేందర్



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 11,( ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని టీటీడీసీ కేంద్రంలో గత మూ డు రోజుల నుంచి స్వయం స హాయక సంఘాల అంతర్గత సిఆర్పి లకు శుక్రవారంతో నివాస శిక్షణ ముగిసింది. ఈ కార్య క్రమంలో భాగంగా ఫైనాన్స్ డి పిఎం బదావత్ నరేందర్ మా ట్లాడుతూ మే 1 నుంచి క్షేత్ర స్థా యిలో మండల గ్రామస్థాయిలో ఉన్న స్వయం సహాయక సం ఘాలకు పుస్తకాల ద్వారా జరి గిన లావాదేవీల అంతర్గత ఆ డిట్ నిర్వహించడం కోసం సం సిద్ధం కావాలని కోరారు. ఇంకా రెండు రోజులు క్షేత్రస్థాయిలో శిక్షణ అనంతరం క్షేత్రస్థాయిలో వెళ్లి స్వయం సహాయకసంఘా లతో మమేకమై ప్రతి రోజు రెం డు సంఘాలను ఎటువంటి త ప్పులు, దోషాలు లేకుండా ఒక టికి రెండు సార్లు క్షుణంగా అన్ని పుస్తకాల లావాదేవీలను పరిశీలించిన అనంతరం ఆడి ట్ నిర్వహించాలని అన్నారు. ఇచ్చోడ, ఉట్నూర్, ఆదిలాబా ద్ క్లస్టర్ లలో సిబిఐ ఎడిటర్లు ఆడిట్ సిఆర్పి శిక్షణలో భాగం గా రిసిప్ట్ అండ్ పేమెంట్ ఆడి ట్ ను నిర్వహించే విధానం, ఆ డిట్ లో జరిగే తప్పులను గు ర్తించే విధానం, ఆడిట్ లో జరి గిన లావాదేవీలలో తప్పులను ఏ విధంగా గుర్తించాలి జరిగిన లావాదేవీలలో ఏ విధంగా లెక్కించాలి రిసిప్ట్ అండ్ పేమెం ట్ లో వచ్చే ఇన్కామ్ ఎక్స్పెం డిచర్ ఇతర వడ్డీలు చే రుసు ములు రివైల్వింగ్ ఫండ్, వడ్డీ లేని రుణాలు, సోషల్ ఫండ్, ఇలా చాలా రకాలు వచ్చే ఫం డ్స్ ని ఏ విధంగా ఆడిట్ లో ప రిగణించాలి సచిత అంశాల పైన చార్ట్ ల ద్వారా గ్రూప్ గా ఏర్పాటు చేసి ఆడిట్ సీఆర్పీల చేత రిషి అండ్ పేమెంట్ ఏ వి ధంగ తయారు చేయాలి అనే వాటిపై శిక్షణ ఇచ్చారు. ఈ శిక్ష ణలో ఇచ్చోడ క్లస్టర్ సిబిఐ ఆ డిటర్ ఏ గంగాధర్, ఉట్నూర్ క్ల స్టర్ సిబిఐ ఎడిటర్ రాజేందర్, ఆదిలాబాద్ క్లస్టర్ సిబిఐ ఆడి టర్ నాలం శ్రీనివాస్ శిక్షణ ఇ చ్చారు. అనంతరం డిపిఎం బాధావత్ నరేంద్ర మాట్లాడు తూ గత 20 సంవత్సరాల క్రి తం తాము కూడా 5000 వేతనంతో ఈ ప్రాజెక్టులో ప్రవేశం పొందామని, ప్రస్తుతం మా వే తనం 70 వేల వరకు పొందు తున్నామని, ఇష్టపడి, కష్టపడి పని చేసే సీఆర్పీలకు రాబోయే రోజుల్లో మంచి భవిష్యత్తు ఉం టుందని, మీకు కూడా మా లా గానే మంచి రోజులు ఉంటా యని అన్నారు. ఈ రాష్ట్రం తో పాటు ఇతర రాష్ట్రాల్లో కూడా ఆడిట్ సిఆర్పీలు ఐబీ సీఆర్పీ లు చాలా రకాల సిఆర్పిలుగా చేయడానికి ఈ ఫీల్డ్ మీకు మంచి ఉపయోగపడుతుందని దీని ఇష్టపడే కష్టపడి సద్వినం చేసుకొని,మహిళా సంఘాలకు పంచ సూత్రాలు, బ్యాంకు లా వా దేవీలు, ప్రభుత్వ పథకాల పైన బీమా పథకాల పైన అవ కాశం కల్పించాలని, సిఆర్పి ల ను కోరారు. పేద, నిరుపేద మ హిళలకు సేవ చేసే అదృష్టం అందరికి రాదని, ఏ కొందరికే వస్తుందని, అది మీకు వచ్చి నందుకు ఇష్టపడి, కష్టపడి మ హిళా సంఘాలకు అన్ని పథకా ల పైన అవగాహన కల్పించి వారిని విద్యావంతులుగా చే యాలని కోరారు. ఈ శిక్షణ కా ర్యక్రమంలో 17 మండలాల నుంచి వచ్చిన 50 మంది సీఆ ర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతికి ఆహ్వానం



**బోథ్, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)** అంబేద్కర్ జయంతి ఉత్సవం ఈనెల 14న నిర్వహించ తలపెట్టిన కార్యక్రమంలో పాల్గొనాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ని కలిసి ఆహ్వానించినట్లు శుక్రవారం అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పేర్కొన్నారు. అలాగే ఈ సందర్భంలోనే కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఆడే గజేందర్ ని కూడా కలిసి ఆహ్వానించినట్లు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కంది ప్రవీణ్ బిక్క గంగయ్య చిట్టి సాగర్ పసుల చంటి బిక్క అశోక్ డొంగిరి వంశీ అర్శ రవి లు పాల్గొన్నారు.



# రోగుల పట్ల సానుభూతి, కరుణతో వైద్యం నిర్వహించాలి

## వైద్య విద్యార్థుల స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్

## వైద్య విద్యార్థులకు డిగ్రీ పట్టా లు అందజేసి అభినందించిన జిల్లా ఎస్పీ

## ర్యాగింగ్ కు, డ్రగ్స్ కు దూరంగా ఉండాలని పిలుపు

## తనది కూడా వైద్య కుటుంబం అని తెలియజేసిన జిల్లా ఎస్పీ

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 11 (ప్రజా జ్యోతి)** వైద్యులు రోగుల పట్ల సాను భూతి చూపుతూ కరుణ తో వై ద్యం నిర్వహించాలని జిల్లా ఎ స్పీ అఖిల్ మహాజన్ పిలుపు నిచ్చారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ కళాశాల లో ఎంబిబిఎస్ పూర్తి చేసుకున్న వైద్య విద్యార్థుల 12వ బ్యాచ్ స్నాతకోత్సవ కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జి ల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపి ఎస్, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులచే ప్ర తిజ్ఞ చేయించారు. మొదటగా జిల్లా ఎస్పీకి ఆదివాసీల గు స్సాడి డప్పు వాయిద్యాల న డుమ సాదరంగా ఆహ్వానం ప లికి స్వాగతించారు. తదుపరి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మొ దటగా తనది ఒక వైద్య కుటుం బం అని తెలియజేస్తూ, వైద్య విద్యార్థులు, పోలీసులు కలిసి సమాజంలో విధులను నిర్వర్తి స్తుంటారని తెలియజేశారు. వైద్యులకు రోగుల పట్ల సాను భూతి మరియు కరుణ కలిగి ఉండాలని సూచించారు. వి ద్యార్థులకు కళాశాల లో ర్యా గింగ్ కు మరియు డ్రగ్స్ కు దూ రంగా ఉండాలని పిలుపు ని చ్చారు. వైద్య విద్యార్థులకు కళాశాల డైరెక్టర్ జై సింగ్ రాథో డ్ తో కలిసి కాన్వకేషన్ స్నాత కోత్సవ కార్యక్రమంలో డిగ్రీ ప ట్టాలను అందజేసి అభినందిం చారు. ఈ కార్యక్రమంలో ఆది లాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రె డ్డి, వైద్య అధ్యాపకులు, వైద్య విద్యార్థుల తల్లిదండ్రులు, పో లీసు సిబ్బంది తదితరులు పా ల్గొన్నారు.



# మహాత్మా ఫూలే దంపతులకు భారతరత్న ఇవ్వాలి

### ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ

భారతీయ సామాజిక విప్లవజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా అదిలాబాద్ లోని బిసి స్టడీ సర్కిల్ ప్రాంగణంలో వారి విగ్రహానికి ఎమ్మార్పీఎస్ అరెల్లి మల్లేష్ మాదిగ పూల మాలలు వేసి నివాళులర్పించా రు. అనంతరం ఆయన మా ట్లాడుతూ దేశంలో సామాజిక సమానత్వం కోసం, విద్యావ్యా ప్తి కోసం,సాంఘిక దురాచారా ల నిర్మూలన కోసం జీవితాం తం కృషి చేసిన మహాత్మా ఫూలే దంపతులకు "భారత రత్న" ఇచ్చి గౌరవించాలని డిమాండ్ చేశారు,అదే విధంగా మహాత్మ పూలే ను గురువుగా గౌరవిస్తూ వారి ఆశయ సాధన కోసం కష్టపడ్డ మరో మహనీ యులు బీ ఆర్ అంబేద్కర్, జగజీవన్ రామ్ సమాజానికి ఎంతో సేవలందించారని, ఈ ముగ్గురు మహనీయుల స్ఫూ ర్తితో వారి అడుగుజాడల్లో న డుస్తూ పేరుకు మాదిగ కులం పేరుతో ఉన్న ఎమ్మార్పీఎస్ అయినా కూడా ఈ సమాజం లో సామాజిక వివక్షతో నిరాద రణ అసమానతలు అణిచి వే తకు గురవుతున్న వర్గాల పక్షా న మూడు దశాబ్దాలుగా మం దకృష్ణ మాదిగ నేతృత్వంలో పోరాటం చేస్తున్నామని మరిం త భవిష్యత్తులో కూడా మహ నీయులు కలలుగన్న సమ స మాజం స్థాపనే లక్ష్యంగా ముం దుకు పోతామని




సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్ర మం లో ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్ రాష్ట్ర సీనియర్ నాయకులు సందూరి వినయ్ సాగర్, బడు గు గంగయ్య , నిట్యాడి నగేష్, దోమకొండ సుధాకర్, సంకే రమేష్, కనగండ్ల హేమలత, రమ్య, అలేఖ్య, నక్క భూమన్న, దవుల భువనేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

### చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

### బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి



**బోథ్, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి)** జిల్లా ఇన్చార్జ్ మంత్రి సీతక్క చొరవతో ధన్నూర్ బి గ్రామంలో జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం రైతులు పండించిన చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తామని, దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు అమ్ముకోవద్దని, పంటను ఆరబెట్టి నాణ్యమైన ఉత్పత్తులను మార్కెట్కు తీసుకువచ్చి సరైన మద్దతు ధర పొందాలని బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి సీతక్క చొరవతో, గ్రామస్తుల కోరిక మేరకు బోత్ వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ధన్నూర్ బి గ్రామంలో రెడ్డి సంఘం ప్రాంగణంలో నూతనంగా జొన్నల కొనుగోలు కేంద్రాన్ని బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు ఉత్పత్తులకు పుట్టినిల్లు అయిన ధన్నూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిచ్చే వరకు అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని గ్రామ ప్రజలకు రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు కదం ప్రశాంత్, డైరెక్టర్ గొర్ల రాజు యాదవ్, సీఈఓ గోలి స్వామి, వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ విట్టల్, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు యాళ్ల ఇంద్రారెడ్డి, మహమ్మద్ అబ్రాహార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఎల్మ వినయ్ రెడ్డి, సీనియర్ నాయకులు దామెర్ల రాజేశ్వర్ రెడ్డి, ముస్కు రమణారెడ్డి, దామెర్ల గోపిరెడ్డి, ప్రవీణ్ రెడ్డి, జక్క అబిరెడ్డి, మాజీ సర్పంచ్ చాకలి భూదేవి ఆడేల్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## నేడు సంజయ్ నగర్ పంచముఖి హనుమాన్ జన్మోత్సవం

### ముస్తాబైన ఆలయం.. ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

### సంజయ్ నగర్ పంచముఖి హనుమాన్ ఆలయ కమిటీ సభ్యులు

**ఆదిలాబాద్ టౌన్ ఎప్రిల్ 11, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ పట్టణ కేంద్రంలోని సంజయ్ నగర్ కాలనీలో గత కొన్ని సంవత్సరాల నుంచి అం గరంగ వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ పంచముఖి హనుమాన్ జ న్మోత్సవానికి అందరూ ఆహ్వా నితులేనని, పంచముఖి హను మాన్ ఆలయ కమిటీ సభ్య లు కోరారు. శనివారం పౌర్ణమి హనుమత్ జన్మోత్సవం సంద ర్భంగా ఉదయం 5 గంటలకు గణపతి పూజ కర్మాన, పుణ్య వాహచనం, భక్తులచే స్వామి వారి సభ, విగ్రహానికి పంచా మృత అభిషేకం ప్రత్యేక అలం కరణ అష్టోత్తర శతనామ పూ జ. హారతి ఉదయం 7 .30 గం టలకు రుద్ర సహిత మాన్యు సూక్త హెూమం8. 30.గ.లకు ప్ర త్యేక భజన బ్రధం చేత కోలాట ల నడుమ స్వామివారి పల్లకి సేవ నగర కీర్తన ఉ.11. గంటల కు మహాప్రసాద్ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నట్టు హనుమాన్ ఆల య కమిటీ సభ్యులు, ప్రధాన ఆలయ పూజారి దిలీప్ ఘన్ శ్యామ్ దేశ్ముఖ శర్మ తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమానికి దాతలు భక్తులు విరాళాలు కూడా అందజేసేవారు హను మాన్ ఆలయానికి వచ్చి పంచ ముఖి ఆంజనేయస్వామి దర్శ నాన్ని స్వీకరించి ప్రతి భక్తుడు వారి జన్మని పవిత్రం చేసుకొని ఆలయంలో అన్నదాన కోసం విరాళాలు అందించి వారు వి రాళాలు అందించవచ్చు అని కోరారు. సంజయ్ నగరి కాల నీవాసులతోపాటు రిక్షా కాలనీ సమస్త ఆదిలాబాద్ పట్టణవా సులు అందరూ ఈ అన్నదాన కార్యక్రమం కమిటీ సభ్యులు అన్నారు.



## ఉద్యోగ భద్రత కల్పించండి

### వీసీకి వినతి పత్రం అందజేసిన అధ్యాపక సంఘం

**బాసర ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)** బాసర అర్జీయూకేటీ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్ కి వినతి పత్రం అందజేశారు. జీవో నెంబర్ 21 రద్దు చేయాలని కోరుతూ, విశ్వవిద్యాల స్థాపన నుండి చాలీచాలని జీతాలతో పనిచేస్తున్నామని అధ్యక్షులు శ్రీశైలం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విశ్వవిద్యాలయాల్లో రెగ్యులర్ పోస్టులను నియమించాలని జీవో నెంబర్ 21 తీసుకురావడంతో తీవ్ర ఆందోళనలకు గురవుతున్నామని తెలిపారు. తమ సర్వీసులను క్రమబద్ధీకరించిన తదనంతరమే రెగ్యులర్ నోటిఫికేషన్ కు వెళ్లాలని వైస్ ఛాన్సర్ ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. విశ్వవిద్యాలయ అభివృద్ధిలో తమ పాత్ర ఎంతో ఉందని, విద్యార్థులను తీర్చిదిద్దడంలో తమ శ్రమ దాగి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ మధుసూదన్, శ్రీధర్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ నాగభూషణ విద్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**బాసర ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)** విద్యనే ఆయుధంగా మలిచి సామాజిక న్యాయం కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కృషి చేయాలని శ్రీ నాగభూషణ పాఠశాల ప్రిన్సిపాల్ బాబురావు జారికొటే అన్నారు. బాసర మండల కేంద్రంలోని శ్రీ నాగభూషణ విద్యాలయంలో శుక్రవారం ఉదయం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కిషన్ పూలే దంపతులు చేసిన కృషి చదువు, మహిళల హక్కుల గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. భారతదేశంలో బడుగు, బలహీన వర్గాలకు చెందిన ప్రజలు అన్ని రంగాలలో ముందుకు సాగుతున్నారని అంటే దాని కారణం మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన చేసిన త్యాగఫలం అని పూలే సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరికి విద్య అవసరం అని ఎలుగెత్తి చాటిన మహాత్ముడు పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రవీణ్, ప్రవీణ్, శరత్, చరణ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్జీయూకేటీలో 199వ మహాత్మా జ్యోతిరావు పూలే ఘనంగా జయంతి

**బాసర ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)** బాసర ట్రిబుల్ ఐటీ విద్యా, హేతువాదం, సమానత్వానికి నడిపించిన స్ఫూర్తిదాయక నాయకుడు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్ ముఖ్య అతిథిగా హాజరై, మహాత్మా పూలే చిత్ర పటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. తదనంతరం మహాత్మ పూలే తత్వాన్ని గురించి ప్రసంగించారు. పూలే సంఘ సంస్కర్తగా చేసిన కృషిని, విద్యా విప్లవానికి తీసుకువచ్చిన మార్గదర్శనాన్ని విశదీకరించారు. పూలే జీవితం సమాజానికి ఎంతగానో అవసరమైందని, ఆయన చూపిన మార్గం నేటి యువతకు దిక్సూచి కావాలన్నారు. విద్య ద్వారా మానవుని ఆలోచన విధానాన్ని మార్చగలమన్న నమ్మకాన్ని ఆయన నెలకొల్పారని గుర్తు చేశారు. కుల-మత ఆధిపత్యాలకు వ్యతిరేకంగా పోరాడిన పూలే వంటి మహోన్నతులను స్మరించుకోవడం అవసరం అని పిలుపునిచ్చారు. ఓఎస్డీ ప్రొఫెసర్ మురళీధరన్ విశిష్ట అతిథిగా పాల్గొని, పూలే సామాజిక స్పృహను, మహిళా విద్య, కుల వివక్షతో పోరాటం వంటి అంశాలపై లోతుగా చర్చించారు. ఈ సభలో ఎవో రణధీర్, అసోసియేట్ డీన్ నాగరాజు , నాగాంజనేయులు, సతీష్ కుమార్ డాక్టర్ విజయ్ కుమార్, శ్యాంబాబు, రంజిత్ కుమార్, , శ్యాంసుందర్, లింబాద్రి, నాగలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

### మహనీయుల పోస్టర్లు విడుదల చేసిన వీసి ప్రొఫెసర్ గోవర్ధన్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మహనీయుల జయంతి ఉత్సవాల గోడపత్రిని వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్, ఓ ఎస్ డి ప్రొఫెసర్ మురళీధర్షన్, ఏవో రణధీర్ లతో కలిసి పోస్టర్ను విడుదల చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14ను పురస్కరించుకొని నినాలుగు రోజులు పాటు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తారని తెలిపారు. వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, డాక్యుమెంటరీ, పోస్టర్ ప్రజెంటేషన్, స్కిట్స్, తదితర పోటీలను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొన్నారు.